18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 18 నవంబర్ 2024 పేజీలు : 8

# నిప్పుతో ముప్పు..!

## వరి కొయ్యలకు నిప్పు పెడుతున్న రైతులు

- భూసారం తగ్గి దిగుబడులపై తీవ్ర ప్రభావం
- నష్టాలపై రైతులకు అవగాహన కల్పించడం అంతంతే..
- భూసారం పెరుగుతుందనే భావనతో నిప్పు పెడుతున్న పలువురు రైతులు

వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో అటు పర్యావరణానికి, ఇటు భూసారానికి పెను ముప్పు వాటిల్లుతుంది. ప్రతి సీజన్‌లో వరి కోతలు పూర్తయిన తర్వాత వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. దున్నే సమయంలో కొయ్యలు అడ్డుతగులుతుండటంతో పాటు.. కొయ్యలను కాల్చడంతో వెలువడే వ్యర్థాలు పంటకు ఉపయోగపడుతాయనే భావనతో చాలా మంది రైతులు వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. అయితే నిప్పుతో నష్టమే తప్ప, ఎలాంటి ఉపయోగము లేదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. అయితే రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతుండటంతోనే వరి కొయ్యలకు ప్రతి యేటా నిప్పు పెడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.


వరి కొయ్యలకు నిప్పు పెట్టిన రైతులు

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 17) : పంటల కోతలు పూర్తయి ధాన్యం కొనుగోలు కొనసాగుతున్న విషయం విధితమే. అయితే రబీ సాగు సన్నదంలో భాగంగా రైతులు తమ కమతాల్లోపంట అవశేషాలను తొలగించే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఎక్కువ మంది రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టి తొలగించుకునే ప్రయత్నమే చేస్తున్నారు. కొయ్యలకు నిప్పు పెట్టడంతో పర్యావరణానికి హానీ కలగడంతో భూసారం దెబ్బతింటుంది. క్రమంగా తమ పొలాలు మట్టి దిబ్బగా మారే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. అయితే నిప్పు పెట్టడంతో కాలిన వ్యర్థాలు పంట భూసారం పెంచుతుందని, ఎరువులా ఉపయోగపడుతుందని చాలా మంది రైతులు భావిస్తున్నారు. దీంతో ప్రతి పంటకు నిప్పు పెడుతూనే ఉంటున్నారు. దీనికి తోడు వరి కొయ్యలు అదే విధంగా వదిలేస్తే దున్నే సమయంలో, నాట్లు వేసే సమయంలో కొయ్య దుబ్బలు పైకి తేలి ఇబ్బందులు పెడతాయనే ఆలోచనతోనే నిప్పు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. మిగతా 6లో

### మూసీ పరివాహక ప్రాంతాల

# ప్రజలకు అండగా ఉంటాం

– చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ oబర్ 17) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో మూసీ నిర్వాసితులకు అండగా ఉంటామని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రాంతాల్లోని విఘ్నేశ్వర కాలనీ, ప్రగతి కాలనీ మూసీ బాధితుల కోసం ఒక రోజు నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 6లో

## జ్ఞానవంతులను చేసేందుకే జ్ఞానమాల

- కీసరలో వైభవంగా జ్ఞానమాల, ముఖ్య అతిధిగా
- మండల కాంగ్రెస్ యువనాయకులు మంచాల పరమేష్




కీసర,మేజర్ న్యూస్: అంబేద్కర్ ఇచ్చిన జ్ఞానంతో ప్రజలందరిని జ్ఞానవంతులు చేసేందుకు జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తుండడం గర్వించదగ్గ విషయమని కీసర మండల కాంగ్రెస్ యువజన నాయకులు మంచాల పరమేష్ పేర్కొన్నారు. వారం వారం జ్ఞానమాల కార్యక్రమం కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ మేరకు ఆదివారం కీసరలో జరిగిన 147వ వారం జ్ఞానమాల కార్యక్రమంకు మండల కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా నర్సంపల్లి గ్రామస్తుడు, కీసర మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మంచాల పరమేష్ విచ్చేశారు. మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగించారు.యువత స్వసక్తితో ముందుకు వెళ్లాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, మహిళలు రాజకీయ రంగంలో ముందు ఉండాలని సూచించారు. మిగతా 2లో

### ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను

# విజయవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): ప్రజా పాలన ప్రజా జయోత్సవాలను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన కళా యాత్రను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే నవంబర్ 19 నుండి డిసెంబర్ 07 వరకు ప్రజాపాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందని, దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులచే జిల్లాలోని పెద్ద గ్రామ పంచాయితీలలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 07 వరకు గ్రామాల్లో తిరుగుతూ ఆరు గ్యారంటీల పై అవగాహన కల్పిస్తూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమయ్యే విజయోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొడంగల్ లో రెండు రోజులు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన కళాయాత్ర బృందం ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, అంతడుపుల నాగరాజు రాష్ట్రమంతా పర్యటిస్తారని ఆయన తెలిపారు. ఈ బృందాలు కొడంగల్ లోని రాఘవేంద్ర గార్డెన్ నందు ఈ నెల 18న సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందంచే ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 7న అంతడుపుల నాగరాజు బృందంచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ విజయోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా విచేస్తారని తెలిపారు. అదేవిధంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డిలతో పాటు శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# శెనిగల గుట్ట, సీతారాం తాండల బిటిరోడ్డుకు నక్షా ప్రకారమే నిర్మించాలి

▶▶ ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన బిటిరోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం చూపుతున్న సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్

▶▶ నక్షా ప్రకారమే బిటిరోడ్డుకు బౌండరీలు ఫిక్స్ చేయాలని గతంలో ఇద్దరు తహసీల్దార్‌లు, ఆర్డీఓలకు విన్నపించినా పట్టించుకోవడం లేదు

▶▶ తాండప్రజల ఇబ్బందులు గుర్తించి వెంటనే నక్షా ప్రకారమే బిటిరోడ్డు నిర్మించేలా చూడాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి తాండనాయకుల వినతి

▶▶ స్పందించిన ఎమ్మెల్యే శెనిగలగుట్టతాండ రోడ్డుకు సర్వే చేపట్టి బౌండరీలు ఫిక్స్ చేయాలని తహసీల్దార్‌కు సిఫారస్ : వివరాలు వెల్లడించిన

కాంగ్రెస్ నాయకులు రాత్లావత్ రఘునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామపంచాయతిలతో పాటు కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని శెనిగలగుట్టతాండ, సీతారాంతాండ, గోప్యతాండలకు గత యేడాదిన్నర కిందట అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులతో నూతనంగా బిటిరోడ్లు మంజూరుచేయబడ్డట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాత్లావత్ రఘునాయక్ తెలిపారు. ఈ తాండలకు గడిచిన 4 దశాబ్దాల కాలంగా సరైన రోడ్డువసతి లేక ప్రధానంగా వర్షాకాలంలో ప్రస్తుతమున్న మట్టిరోడ్డు వరదనీటితో బురదమయంగా మారి రాకపోకలకు తాండాల మహిళలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తమ తాండాలకు మంజూరైన బిటిరోడ్లకు వెంటనే సర్వే నిర్వహించి నక్షా ప్రకారమే బౌండరీలు ఫిక్స్ చేయాలని కోరుతూ అప్పట్లో మాడ్గుల మండలంలో పనిచేసిన ఇద్దరు తహసీల్దార్‌లకు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓకు వినతిపత్రాలు అందజేసినప్పటికి ఎలాంటి సర్వే చేయలేదని, అంతేకాకుండ బిటి నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని సంబంధిత పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌ను పలుమార్లు కోరినా ఎవరు స్పందించలేదని రఘునాయక్ విచారం వ్యక్తం చేశారు. తమ తాండాల రోడ్డు నిర్మాణానికి కొంతమంది రాజకీయ నాయకులు తమ రాజకీయప్రయోజనాల కొరకు అడ్డంకులు సృష్టిస్తున్నారని తాండవాసులతో కాంట్రాక్టర్ తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గిరిజన తాండాల ప్రజా ఇబ్బందులు గుర్తించి వెంటనే సర్వే నిర్వహించి బిటిరోడ్డును నక్షా ప్రకారమే నిర్మించేలా సంబంధితశాఖల అధికారులను ఆదేశించాలని ఆదివారం తాండనాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఆయన మంజూరైన బిటిరోడ్లకు వెంటనే సర్వే నిర్వహించి బౌండరీలు ఫిక్స్ చేసేలా చర్యలు చేపట్టాలని మాడ్గుల తహసీల్దార్‌కు సిఫారస్ చేసినట్లు రాత్లావత్ రఘునాయక్ వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసినవారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, తనతో పాటు తాండనాయకులు రాత్లావత్ భీమ్లాల్‌నాయక్, రామ్ చందర్ నాయక్, రవినాయక్ , రామునాయక్, శివలాల్ నాయక్ ,వెంకట్ నాయక్, గోపాల్‌నాయక్ , నవీన్‌నాయక్ ,పాండు నాయక్,గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నట్లు రఘునాయక్ తెలిపారు.

# వైన్‌షాపులో ఛోరీ – రూ. 50వేల నగదు, 5లీటర్ల మద్యం అపహరణ

★కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): ఆమనగల్లు పట్టణంలోని కల్వకుర్తి రోడ్డులో ఉన్న శ్రీనివాస వైన్‌షాపులో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 50వేల నగదు, 5లీటర్ల మద్యం అపహరించినట్లు ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు వైన్‌షాపు నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజువారి మాధిరిగా శనివారం రాత్రి శ్రీనివాస వైన్‌షాపును నిర్వాహకులు మూసివెళ్ళగా గుర్తుతెలియని దొంగలు అర్ధరాత్రి వైన్‌షాపు పైభాగంలోని రేకుల తొలగించి లోపలికి ప్రవేశించి వైన్‌షాపు కౌంటర్‌లో ఉన్న 50వేల రూపాయల నగదుతో పాటు 5లీటర్ల మద్యంను అపహరించినట్లు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఉదయం వైన్‌షాపును తెరిచి చూసిన దుకాణ నిర్వాహకులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు ఎస్.ఐ వెంకటేష్ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, ఘటనా స్థలాన్ని క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బృందంతో కలిసి స్థానిక పోలీసులు సందర్శించి వివరాలు సేకరించడం జరిగిందని ఎస్.ఐ వివరించారు.

# జ్ఞానవంతులను చేసేందుకే జ్ఞానమాల



మొదటిపేజీ తరువాయి...

147వారాల పాటు అంబేద్కర్ సంఘం సమిష్టిగా ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రణాళికతో ప్రజలను జ్ఞానవంతులను చేసే దిశగా ముందుకుసాగడం అభినం దనీయమన్నారు. అనంతరం మండల కమిటీ సభ్యులు అతిధికి బాబాసాహెబ్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. కార్యక్రమంలో కీసర మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, బోగారం గ్రామ మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పారుణంది వేణుగోపాల్, కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ కుమార్, కట్ట శంకరయ్య, మాజీ ఎంపీటీసీ దాగిల్లపురం ఆంజనేయులు, జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రే గణేష్, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ రాగుల రమేష్, రామారం రమేష్ పండుగ రాజలింగం, గోధుమ కుంట గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంచాల శ్రీకాంత్, మంచాల సాయి కిరణ్, మేకల మహేష్, మేకల సురేష్, మంచాల ఈశ్వర్, మంచాల సాయికుమార్, బంటు రాహుల్, పుంద్రు మహేష్ , దేవేందర్ చారి, బోడ ప్రవీణ్ కుమార్ తర్రే శంకర్ యాదవ్, కావాలి శ్రీకాంత్ ముదిరాజ్, గుండె లోకేష్, మంచాల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# నాగిల్లలో రెండు హత్యలు..

**- బావ చేతిలో బావమరిది హతం.. - మృతుడి బంధువులు, కుటుంబీల దాడిలో బావ ఖతం**



మాడ్గుల, మేజర్ న్యూస్ ( నవంబర్ 17): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో ఆదివారం జరిగిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు హత్యకు గురైనట్లు సమాచారం. నాగిల్లకు చెందిన బర్కం యాదయ్య అనే వ్యక్తి గత పదేండ్ల కిందట భార్యను గొడ్డలితో నరికి హతమార్చిన కేసులో జైలుకు వెళ్ళి గత యేడాది క్రిందటే బయటకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఆదివారం నాగిల్లలో జరిగిన ఓ వివాహంలో పాల్గొనేందుకు వచ్చిన తన భార్య సోదరుడు మేడిపల్లికి చెందిన గడ్డం శ్రీను అనే వ్యక్తి యాదయ్యను పరామర్శించడానికి వెళ్ళగా శ్రీనుపై గొడ్డలితో దాడిచేయడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు నాగిల్లకు చేరుకొని జరిపిన దాడిలో యాదయ్య కూడ మృతిచెందినట్లు సమాచారం. కాగా ఆదివారం రాత్రి వరకు యాదయ్య, శ్రీను మృతదేహాలు గ్రామంలోనే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# రుణమాఫీపై బిఆర్‌ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా



**పీసీసీ కార్యదర్శి అమరేందర్ రెడ్డి**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 17): వచ్చే ఎన్నికల నాటికిరాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ ఉండదని పీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్లా పూర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ మీడియాతో మాట్లాడుతూ... తప్పు చేశారు కాబట్టే బిఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లడానికి సిద్ధమని ప్రకటనలు ఇస్తు న్నారన్నారు. రుణమాఫీపై గతంలోనే హరీశ్ రావుకు సవాలు విసిరారని.. గత పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ, పదకొండు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మాఫీపై చర్చకు సిద్ధమా అని పేర్కొన్నారు. ఈ నెల 19న వరంగల్ ముఖ్యమంత్రి ఏడాది పాలనపై వరంగల్ కేంద్రంగా విజయోత్సవ సభ జరుపుతున్నామని వివరిం చారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని,దీనికి ఇందిరాగాంధీ శక్తి సభగా నామకరణం చేస్తున్నామని తెలిపారు. ఈ సభ నుంచి రాష్ట్రంలో ఇరువై రెండు కొత్త మహిళాభవన్లు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో భూములు మింగిన భూ బకాసురులకే హైడ్రాతో భయమని, దీనిని కొనసా గించి మూసీ పునరుజ్జీవం చేస్తామని స్పష్టంచేశారు.

# ఉండ్యాల బాల్‌రెడ్డికి శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 17)ః నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన ఉండ్యాల బాల్‌రెడ్డిని మణికొండ మున్సిపల్ రెడ్డి సంఘం తరపున సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకగ రమణారెడ్డి, కిషన్ రెడ్డి, కృపాకర్‌రెడ్డి, సైదిరెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి, లవన్‌కుమార్‌రెడ్డి, సైదిరె డ్డి కిషన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, న ర్సింహరెడ్డి, నారాయణ రెడ్డి, రాంవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ఘనంగా పడిపూజ...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 17)ః మణికొండ మున్సిపల్‌లోని శివాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం గురువులు మున్నా నాయుడు గురుస్వామి కరకములచే పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈ సంవత్సరం కొండకళ్ల భాస్కర్‌రెడ్డి గురు స్వామి 18వ పాడి సందర్భంగా బాస్కర్‌రెడ్డి గురుస్వామిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక వనబోజనాలు...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 17)ః కార్తీక మాసం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని ఖాజగూడ ల్యాంకోహిల్స్ పెద్దగుట్టలో గల అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో వివేక భారతి యోగా శాఖ ఆద్వర్యంలో కార్తీక మాస వన బోజనాలు కుటుంబ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గోపూజ, తులసి, ఉసిరి చెట్ల ఇత్యాది పూజలానంతరం పూర్ణ వందే మాతరం ఆలాపన, మలిపెద్ది శంకర్ ద్వార ఆద్యాత్మిక కార్తిక మాస ప్రసంగం నిర్వహించారు. తదనంతరం బాల గోకులం సంస్థ ముఖ్య శిఇక్ అక్కినేపల్లి పవన్‌కుమార్, శ్వేతా పవన్ తరువాత భక్తులచే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, పూర్ణ చంద్రరావు, ప్రసాద్, సాయి పట్టపు, వీఆర్4యు చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందె లక్ష్మణ్‌రావు, దిలీప్ కక్కడ్, రచ్చ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 17): సదర్ ఉత్సవాలను యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు వివిధ గ్రామాల నుంచి దున్నపోతులను తీసుకువచ్చి విన్యాసాలు చేయించారు. కొడంగల్ పట్టణంలోని గాడిబావి శివాలయం నుంచి వినాయక చౌరస్తా మీదుగా కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగిన దున్నపోతుల విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యాదవ కులస్థుల సంస్కృతి సంప్రాదాయానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. సదర్ ఉత్సవాలను చూసేందుకు కొడంగల్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నియోజకవర్గ నాయకులు మధుసూదన్ యాదవ్, దాసప్పయాదవ్, డాక్టర్ రవీందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చెరువులో మునిగి వ్యక్తి మృతి



చెరువులో పడి మృతి
చెందిన మంగలి నర్సిములు

బొంరాస్‌పేట్, నవంబరు 17 (మేజర్ న్యూస్): మద్యం మత్తులో చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో జరిగింది. బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని కొత్తూర్‌కు చెందిన మంగలి నర్సిములు బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. మద్యానికి బానిస కావడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ క్రమంలో పదిహేను రోజుల క్రితం సొంత గ్రామానికి వచ్చాడు. శనివారం సాయంత్రం మద్యం మత్తులో గ్రామ శివారులోని చెరువు దగ్గరికి వెళ్లి చెరువులో పడిపోయాడు. ఈత రాకపోవడంతో చెరువులో మునిగి మృతి చెందాడు. చెరువులో పడి మృతి చెందిన నర్సిములు మృత దేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మున్సిపల్ అభివృద్ధే మా ప్రధాన కర్తవ్యం – చంద్రారెడ్డి



కీసర, మేజర్ న్యూస్: "మున్సిపల్ అభివృద్ధి మా ప్రాధాన్య కర్తవ్యం" అని మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో రూ.18 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిల్ సభ్యురాలు అన్నం రాజు, లావణ్య శ్రీనివాస్, మరియు కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ప్రధాన వివరాలు:**
అభివృద్ధి పని: సిసి రోడ్డుల డ్రైనేజ్ నిర్మాణం
ప్రదేశం: ప్రభాకర్ ఎంక్లేవ్
అంచనా వ్యయం: రూ.12 లక్షలు,
అభివృద్ధి పని: డ్రైనేజ్ నిర్మాణం
ప్రదేశం: శ్రీనివాస్ నగర్
అంచనా వ్యయం: రూ.6 లక్షలు.
"ఈ అభివృద్ధి పనులు స్థానికుల అవసరాలను తీర్చడంతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధికి కొత్త శక్తిని అందిస్తాయి" అని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ – కోచ్ లైసెన్స్ సర్టిఫికెట్ అవార్డింగ్



పరగి మేజర్‌న్యూస్ (నవంబర్ 17): మార్షల్ కింగ్ తైక్వాండో అకాడమి పరిగిలో మాస్టర్ రాజు ఆధ్వర్యంలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్స్ మరియు సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్ కుమార్ సార్ (సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పరిగి సబ్ జైల్) చేతుల మీదుగా అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బెల్టు, సర్టిఫికెట్ మరియు కోచ్ లైసెన్స్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ సార్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు తైక్వాండో ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. టైక్వాండో నేర్చుకోవడం వల్ల యువత దురలవాట్లకు గురికాకుండా తన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచటం, తన పట్ల, కుటుంబం పట్ల, సమాజం పట్ల బాధ్యత రాహిత్యంగా ఉండేందుకు ఒక క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలబడుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు ఇలాంటి విద్యలు నేర్పించాలని ప్రత్యేకించికించి అమ్మాయిలకు తైక్వాండో శిక్షణ తప్పనిసరి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శిక్షకులు బందయ్య, నిఖిల్, చరణ్ తేజ, అనిల్, సందీప్, ముజామిల్, కోచ్ లైసెన్స్ సర్టిఫికెట్స్‌ను అందుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి




● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని, నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రొయ్యల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన ప్రసంగం లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని, అలాగే మూసి పరివాహక ప్రాంతంలో పేదల ఇండ్లు కూలగొట్టడం అప్రజాస్వా మిక చర్య అని అన్నారు. పేదల ఇండ్లకు ప్రత్యామ్నాయం చూపకుండా వాటిని కూలగొట్టడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు జి. దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, సి.ఎచ్ దశరథ్, తోటపల్లి శంకర్, శంకర్ రావు, ఏసు రత్నం, హరినాథ్ రావు, కె. ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డిపేట్ 2003–04 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డిపేట్ 2003–2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేవారు. ఆదివారం పట్టణంలోని నాగేష్ గుప్తా గార్డెన్ నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులను పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణకు ఎంతో కృషి చేసిన అహ్మద్, జయక్రిష్ణ, శ్రమణ్ కుమార్, మహేశ్వరి, సర్ఫరాజ్, శౌకత్‌లను అభినందించారు.

# ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంధత్వనివారణకు కృషి



▶▶ ఈనెల 19 నుండి 27వరకు ఆమనగల్లు శ్రీలక్ష్మి గార్డెన్‌లో ఉచిత మెగా కంటివైద్య శిబిరం ▶▶ దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన శంకరా నేత్రాలయ వైద్యబందంచే ఉచితంగా కంటి పరీక్షలు, కంటి శుక్లాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు ▶▶ దృష్టిలోపం ఉన్న నియోజకవర్గ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలి ▶▶ మేజర్‌న్యూస్‌తో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): విద్య, వైద్యం, ఉపాధి నినాదంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సేవా కార్య క్రమాలు చేపడుతున్న ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటిచూపు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు దృష్టిభాగ్యం కల్పించి అంధత్వ నివారణకు కృషిచేస్తున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్ (టాస్క్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ పేదల కంటి చూపు ఇబ్బందులను గుర్తించి గతంలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో మెగా కంటివైద్య శిబిరం ఏర్పాటుచేయడం జరిగిందని, మరోమారు ఆమనగల్లు పట్టణకేంద్రంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్‌హాల్లో ఈనెల 19 నుండి 27వరకు ఉచిత మెగా కంటివైద్యశిబిరం నిర్వహించడం జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు మెగా కంటి వైద్య శిబిరం వివరాలను ఆదివారం ఆయన ఫోన్‌ద్వారా మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే పేరుగాంచిన శంకరా నేత్రాలయానికి చెందిన నిపుణులైన కంటి వైద్యబృందంచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైనవారికి కంటి శుక్లాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే మెగా కంటి వైద్య శిబిరానికి వచ్చే వారు తమ ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతిని వెంట తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కంటిచూపు సమస్యలతో ఇబ్బందులుపడుతున్న ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కోరారు.

# మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సభావత్ కృష్ణ నాయక్

## ప్రకటించిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 17): మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కందుకూరు మండల మాజీ అధ్యక్షులు సబావత్ కృష్ణ నాయక్ ఎన్నికయ్యారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి కమిటీని ప్రకటించారు ప్రకటించారు. మహేశ్వరం మండలానికి వైస్ చైర్మన్ ముగ్గురు డైరెక్టర్లు, తుక్కుగూడ మున్సిపాలిటీకి ఇద్దరు డైరెక్టర్లు, కందుకూరు మండలానికి చైర్మన్ 5 మంది డైరెక్టర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలం లో ఉన్న పార్టీ అధికారం లోకి తేవడానికి ఎనలేని కృషి చేసి నందుకు తగిన గుర్తింపు ఇచ్చిందని అన్నారు. పార్టీ కోసం ఎన్నో కేసులు మోసి, ధర్నాలు చేసి రాత్రింబవళ్ళు కృషి చేసినందుకు అవకాశం రావడం జరిగిందని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావడానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కిచ్చెన్న లక్ష్మారెడ్డికి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీలు లు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, నూతనంగా ఎన్నికైన కమిటీకి సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,కప్పాటి



పాండురంగారెడ్డి,డిల్లి శ్రీధర్ ముదిరాజ్,పున్న గణేష్,కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,మంద సాయిలు, చంద్రశేఖర్ రెడ్డి,చెన్నారెడ్డి, యుగేందర్ గౌడ్,మదన్ పాల్ రెడ్డి,మర్యాద మురళీధర్ రెడ్డి,వత్తుల రఘుపతి,శివగాళ్ల యాదయ్య,పాండు రంగా రెడ్డి లాజర్, సుభాష్,మహేందర్,మొహమ్మద్ రహీమ్, మిాగడ శేఖర్, శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కడ్తాల్‌లో వరిధాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభం

### – సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 17): ఆమనగల్లు సింగిల్ విండో ఆధ్వ ర్యంలో సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్య క్రమాన్ని నిర్వ హించనున్నట్లు ఉమ్మడి మండలాల సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్‌గుప్త తెలిపారు. ఉదయం 10గంటలకు చేపట్టే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ప్రత్యేక అధికారులు, అన్ని గ్రామాల రైతులు హాజరై విజయవంతం చేయాలని గంప వెంకటేష్‌గుప్త కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతన్నలు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వరిధాన్యం క్వింటాలుకు 2330 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అని ఆయన పేర్కొన్నారు. రెండో రకం వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 2300 రూపాయలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు గాను ప్రోత్సాహకంగా 500రూపాయల బోనస్ అందిస్తున్నట్లు గంప వెంకటేష్ గుప్త వివరించారు. వరి ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతన్నలకు అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వరి ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త కోరారు. ఈ సమావేశంలో ఆమనగల్లు సింగిల్‌విండో వైస్ చైర్మన్ ధోనాదుల సత్యం, డైరెక్టర్ జోగు వీరయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 17 ) : షాబాద్ మండల కేంద్రంలోని హైతాబాదులో మల్లన్న బోనాలు కళ్యాణం అంగవైభవంగా జరిగింది. మల్లన్న దీవెనలు ఉండాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది. డప్పు వాయిద్యాలతో అగ్ని గుండాలు శివసత్తులు నుత్యలోతో అంఘురంగా వైబోవంగ జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య, ఆంజనేయులు, చెర్ల నర్సింలు, కుమార్, కొండల్ రాజుగౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్, శంకర్, శివ, శేఖర్, అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

### – కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): తెలంగాణలోని అన్నివర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన చారిత్రాత్మక నిర్ణయమని కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్ రెడ్డి అన్నారు. కులగణనతో వెనుక బాటుతనానికి గురవుతు న్నవారిని గుర్తించి వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు , విపక్ష పార్టీలు కాంగ్రెస్‌పై బురదజల్లేలా దుష్ప్రచారాలకు ఒడిగడుతూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నట్లు ఆయన విమర్శించారు. కొత్తూర్ మండల కేంద్రంలో ఆదివారం హరినాథ్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారని, సామాజిక న్యాయం కొరకు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా హరినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలంతా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 17): కందుకూరు మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఢిల్లీ శ్రీధర్ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ,మాజీ జడ్పిటిసిలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,కప్పాటి పాండురంగారెడ్డి,పున్న గణేష్,కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,మంద సాయిలు, కృష్ణ నాయక్, శివగాళ్ల యాదయ్య, చంద్రశేఖర్ రెడ్డి,చెన్నారెడ్డి, యుగేందర్ గౌడ్,మదన్ పాల్ రెడ్డి, మహేందర్,మొహమ్మద్ రహీమ్, మిాగడ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ నూతన కార్యవర్గాల ఎన్నిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం, విశ్వబ్రాహ్మణ మనుమయ యువజన సంఘాలను ఏకగ్రీవంగా ఎనుకోగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ చైర్మన్, పూజారీల ఎంపికను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కాసోజు విశ్వరూపాచారిని సంఘం ముఖ్య సలహాదారు ఇర్వింటి భూపేష్ చారి బలపర్చగా సంఘ సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులుగా కాసోజు జంగాచారి, ఇర్వింటి యాదయ్యచారి, కోశాధికారిగా మహేశ్వరం జంగాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాసోజు మహేంద్రచారి, సలహాదారులుగా ఇర్వింటి రాఘవాచారి, ముకురోజు బ్రహ్మచారి, ఇర్వింటి నర్సింహ్మాచారి, ఉపాధ్యక్షులు ఇర్వింటి శ్రీనివాసచారి, ప్రచారకమిటీ చైర్మన్ ముకురోజు చంద్రయ్య చారిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం యువజన అధ్యక్షులుగా కాసోజు జనార్ధనాచారి, ఉపాధ్యక్షులుగా ఇరువెంటి సాయిచారి, శివేశ్వర్‌చారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ముకురోజు యుగంధర్‌చారి, సభ్యులుగా కాసోజు రాకేష్ చారి, పరిపూర్ణచారి, సుశీల్‌చారి, తరుణ్‌చారి , బ్రహ్మచారి, రమేష్ చారి, శివ చారి, శేఖరాచారి, నాగరాజు చారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా ఇరువెంటి యాదయ్య చారి, ఆలయ పూజారిగా కాసోజు కనకాచారిలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ముఖ్య సలహాదారు ఇర్వింటి భూపేష్‌చారి, సంఘం సభ్యులు అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు.

# జన సంద్రోహహాహంగా మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర


జాతరలో కిటకిటలాడుతున్న భక్తులు.

ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 17): మెథడిస్ట్ క్రిస్టియన్ జాతరకు భక్తులు జనసంద్రోహంగా మారింది.ఆదివారం చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాలైనా బీదర్,గుల్బర్గా,కర్ణాటక, మహారాష్ట్ర,గోవా,తదితర ప్రాంతాల నుండి యాత్రికులు ప్రత్యేక రైళ్లు, ప్రత్యేక బస్సులు, తమ సొంత వాహనాలలో అధిక సంఖ్యలో జాతర ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ ఆరాధన కార్యక్రమంలో పాల్గొని సందేశాన్ని ఆసక్తిగా ఆ యేసయ్య తమ మొక్కులు తీర్చాలని మేకలు, గొర్రెలు, గొర్రె పొట్టేలు,కోడి పుంజులు ఆయనకు సమర్పించారు.వాటిని కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట వేసి పలువురు దక్కించుకొని తిరిగి ఆయనకే సమర్పించారు. అక్కడి హుండీలలో చిల్లర పైసలు వేయకూడదని ఓన్లీ నోట్లో వేయాలని అక్కడ జాతర కమిటీ వారు మైకులలో అనౌన్స్ చేస్తున్నారు. దీంతో భక్తులు నోట్లు మాత్రమే ఆ హుండీలలో వేసి తమ ముడుపులను సమర్పించుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులు రంకురాట్నాలలో పిల్లలు కార్లు వంటి వాటిలో ఎంజాయ్ చేశారు. అక్కడికి వచ్చిన భక్తులకు జాతర సిబ్బంది ఏర్పాట్లు చేశారు. అధికారులు జాతర సందర్భంగా ప్రత్యేక సెంట్రల్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీరాజ్, హెల్త్ డిపార్ట్మెంట్,ఫైర్,పోలీస్ సిబ్బంది ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూశారు. ఎప్పటికప్పుడు పోలీసులు నిఘువర్గాలతో భక్తులకు ఎలాంటి అంతరాయాలు కలగకుండా చూశారు.

# ఎస్సీ, ఎస్టీ,బీసీల రాజ్యం, ప్రజా సమస్యలపై విశారదన్ మహరాజ్ 15 వేల కిలోమీటర్ల మా భూమిపాదయాత్ర

- డి.ఎస్.పి జిల్లా నాయకుడు రవీందర్ మహారాజ్ వెల్లడి




వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 17): ఎస్సీ, ఎస్టీ, బీసీల రాజ్యం మరియు ప్రజా సమస్యలపై విశారదన్ మహరాజ్ 15 వేల కిలోమీటర్ల మా భూమిపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) జిల్లా నాయకుడు రవీందర్ మహారాజ్ తెలిపారు. ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ గడ్డ పై ఎస్సీ, ఎస్టీ ,బీసీల రాజ్యం కోసం మరియు ప్రజా సమస్యల కోసం విశారదన్ మహారాజ్ 15,000 కిలో మీటర్ల మా భూమి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మనిషికి ఉచిత విద్య వైద్యం మరియు ఉపాధి భూమి ఇల్లు అందించేలా ప్రభుత్వం పై పోరాటం కోసం సిద్ధం అవుతున్నట్లు ఆయన చెప్పారు.మత మైనారిటీలు, అగ్రకుల పేదలు తెలంగాణ సమాజం వేల సంవత్సరాల కన్నీటి పరిష్కారం కోసం నడుం కట్టి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు మల్లికార్జున్, వివిధ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17): గ్రూప్-3 పరీక్షల నిర్వహణ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదివారం అల్వాల్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, ఆదర్శ్ జూనియర్ కాలేజ్‌లను సందర్శించారు. పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పరీక్షలు ప్రశాంతంగా మరియు అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించడం లో తాము ముందస్తు చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. జిరాక్స్ షాపులు మూసివేయడం, పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిం చడంతో పాటు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని చర్యలను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. పరీక్షలు సజావుగా పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పూర్తి శ్రద్ధ చూపిస్తోందని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.



# పిఎంసికె కంపెనీ డైరెక్టర్ పరమేష్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కాలే యాదయ్య




నవాబ్‌పేట్, మేజర్ న్యూస్(నవంబర్ 17): మండల కేంద్రంలో పిఎంసికె సర్వే మరియు కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మూడవ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ... డైరెక్టర్ పరమేష్ సేవలు అభినందనీయం ఆదర్శప్రాయం అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో యువత కు పరమేష్ ఆదర్శప్రాయమన్నారు. చదువుకున్న ప్రతి వారికి ప్రభుత్వ ఉద్యోగమే కావాలంటే కష్టం కాబట్టి ప్రైవేటు రంగాలలో తనకున్న శక్తిసామర్థ్యాలతో కంపెనీ నీ నెలకొల్పి తనకు పని కల్పించుకున్నడమే కాకుండా మరో 25 మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవడం అభినందించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు రామ్ రెడ్డి, కందడ నాగిరెడ్డి, ప్రభాకర్, మేడిపల్లి వెంకటయ్య, సామా వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): వికారాబాద్ రీజినల్ కోఆర్డినేటర్ పరిధిలోని 20 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-3 పరీక్షలకు 60 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదటి రోజు గ్రూప్-3 పరీక్షలు నిర్వహించారు. ఆదివారం పరీక్షకు 6981 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా ఉదయం జరిగిన పరీక్షకు 4185 హాజరు కాగా 2796 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాలేదు. అదేవిధంగా మధ్యాహ్నం 6981 మంది అభ్యర్థులకు గాను 4195 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. మిగతా 2786 మంది పరీక్షకు హాజరు కాలేదు. వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి లు పరిశీలించి పరీక్ష నిర్వహణ, వివిధ వసతులపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. ఆదివారం జరిగిన గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా జరిగాయి.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్వాగతం తెలిపిన చామల రఘుపతి రెడ్డి


ఎస్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న రఘుపతిరెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 17): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విదేశీపర్యటన విజయవం తంగా ముగించుకొని స్వదేశనికి విచ్చేసిన సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయం లో వారికి తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి సాదర స్వాగతం పలికారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 17): టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పీర్జాదిగూడ కార్పొరేటర్ బోడిగే స్వాతి కేష్ణ గౌడ్ మేనల్లుడు వివాహం రాంపల్లి పూల పల్లి బాలయ్య యాదవ్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఘట్కేసర్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి కుమారుని వివాహం హయత్ నగర్ ఆర్ కళ కన్వెన్షన్‌లో నిర్వహించారు.ఘట్కేసర్ వాస్తవ్యులు మనుక కుమార్ యాదవ్ కుమార్తె వివాహం శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. మేడ్చల్ మండల రాజ బొల్లారం గ్రామం కాంగ్రెస్ నాయకులు ధీ రావత్ బిక్షపతి కుమార్తె లావణ్య వివాహం మహేశ్వరి పరమేశ్వరి గార్డెన్స్‌లో జరిగింది. ఘట్కేసర్ సిపిఎం నాయకులు చింతల యాదయ్య అల్లుడు వివాహం టీ.ఎస్.ఆర్ సుశీల ఏసీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో వజ్రేష్ యాదవ్ తో పలువురు ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## పెళ్లి వేడుకల్లో దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి


నూతన వదువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): కరీంనగర్ పరిసరాల్లోనీ తిరుమల గార్డెన్‌లో ఆదివారం జరిగిన తమ సమీప బంధువులైన కొండాపురం రోహిత్ కుమార్ రెడ్డి, మనీషా రెడ్డి పెళ్లి వేడుకల్లో రాష్ట్ర సర్పంచుల నాయకులు,దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి,వైష్ణవి హోటల్ గ్రూప్స్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డితో కలిసి నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): దోమ మండలం అయినా పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయిలు తనయుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన అయినా పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈడిగి రుక్మయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువ నాయకులు, నల్ల శ్రీనివాస్, ఎర్ర భీమయ్య, పొట్ట సాయిలు పొట్ట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుతో ముప్పు..!

**మొదటిపేజీ తరువాయి...**

**★ తీవ్ర నష్టం.. ప్రమాదాలు**

పంట కొయ్యలకు నిప్పు పెట్టడంతో ఉపయోగాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయి. అటు పర్యావరణం కలుషితం కావడంతో పాటు భూసారం తగ్గుతుంది. పంటకు మంచి చేసే పురుగులు కాలిపోతుండటంతో పాటు భూమి లవణాలు కోల్పోతుంది. భూమిలో ఉండే పొటాషియం, కార్బన్ పూర్తిగా దెబ్బతింటాయి. భూమి సారం ఇంతింతి కోల్పోతూ దిగుబడుల మీద తీవ్ర ప్రభావం చూపుతాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. పూర్తిగా రసాయనిక ఎరువులను వాడాల్సి వస్తుందని, భూసారం క్రమంగా దెబ్బతింటూ పొలాలు మట్టిదిబ్బలుగా మరే ప్రమాదమూ లేకపోలేదు. పొలాల్లో మంట పెట్టే సమయంలో పలుమార్లు ఇతర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు పక్కన మంటలు అంటుకుంటూ పక్క పొలాలకు వెళ్తూ గడ్డివాములు కాలిపోతున్నాయి. వాహనదారులు సైతం పొగతో ప్రమాదాల బారిన పడుతున్నారు.

**★ అవగాహన కల్పించడంలో విఫలం**

జిల్లాలో క్కువ శాతం రైతులు పంటకు నిప్పు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఇంత జరుగుతున్నా వ్యవసాయాధికారులు అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీని వల్ల నష్టాలను నిర్ధిష్టంగా రైతులకు వివరించగలిగితే రైతుల ఆలోచనలు మారే అవకాశం ఉంది. ఇతర జిల్లాలో ఏ విధంగా వరి కొయ్యలను దుక్కిదున్నారో రైతులను క్షేత్ర పర్యటనకు తీసుకెళ్తే మార్పు వచ్చే అవకాశం ఉంది. కానీ అలాంటి చర్యలు చేపట్టకపోవడంతో సాంప్రదాయంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడం కొనసాగుతూనే ఉంది. అలా కాకుండా కోత కోసి పొలంలో నీరు వదిలి గడ్డి , కొయ్యలు మురిగేలా చేస్తే పంటకు ఎరువుగా ఉపయోగపడే అవకాశం ఉంది. పంటకు నీరు పెట్టి దుక్కిదున్నిన కొద్దిజుల తర్వాత వరి గడ్డి కుళ్లిపోయి భూమికి, పంటకు సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. ఈ విషయమై ఇకనైనా అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

## అవగాహన కల్పిస్తున్నాం..



రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల లాభాల కంటే ఎక్కువ నష్టాలు రైతులకు వస్తాయి. భూసారం తగ్గిపోయి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. భూమిలో లవణాలు పంటలకు మేలు చేసే పురుగులు అంతరిం చిపోతున్నాయి. గ్రామాల్లో రైతులకు అవగా హన కల్పిస్తున్నాం.

**–ఎ.కృష్ణ మోహన్, మండల వ్యవ సాయాధికారి, మంచాల**

## పేదలకు అండగా మాజీ సర్పంచ్ సరూప నాగేష్

### – పేదింటి ఆడబిడ్డకు రూ.71 వేల ఆర్థిక సాయం



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 17) : పేదలకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని చేయడం సంతోషంగా ఉందని నార్సింగి వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లికి చెందిన అల్లం మల్లేష్ కూతురి వివాహానికి రూ.71 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ స్వరూప నాగేష్ మాట్లాడుతూ.. వట్టినాగులపల్లిలోని పేద ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆడ బిడ్డల వివాహ కార్యక్రమాల్లో తమ వంతుగా వారి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎల్‌హెచ్‌పిఎస్ నేత బాలునాయక్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన నేనావత్ పన్ని గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మధ్యాహ్నం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న లంబడహక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నేత నేనావత్ బాలునాయక్ ఆదివారం స్థానిక నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించి బాలునాయక్ సమకూర్చిన ఆర్థిక సహాయం అందజేసినవారిలో తాండవాసులు మోత్యానాయక్ తదితరులు ఉన్నారు.

## మూసీ పరివాహక ప్రాంతాల
# ప్రజలకు అండగా ఉంటాం



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూసీ పరిసర ప్రాంతాల్లోని బాధితులకు ఇంటింటికి వెళ్లి భరోసా ఇచ్చామన్నారు. అభివృద్ధి పనులు పక్కన పెట్టి రేవంత్‌రెడ్డి పేదలకు భరోసా కల్పించాలన్నారు. బీజేపీ నాయకులు అందరూ కలిసి పరిసర ప్రాంతాల్లో బస చేస్తూ మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. కానీ పేదల ఇండ్లు కూల గొట్టొద్దని, కాంగ్రెస్ పార్టీ కర్కశ పాలనలో పేదలకు గూడు – నీడా దూరమ వుతుందన్నారు. మూసీ ప్రక్షాళన – సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు పడగొట్టి, బడాబాబులకు ఆ జాగాలను అందజేయడానికే కాంగ్రెస్‌ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. రేవంత్‌రెడ్డి సవాలుకు బదులుగా మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న బాధితుల ఇండ్లల్లో వారితో పాటు మమేకమై జీవించి, వారికి అండగా బీజేపీ ఉందని భరోసానిచ్చేందుకే బీజేపీ మూసీ నిద్ర చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, మూసీ బాధితులు పెద్ద ఎత్తున కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన ఒక చారిత్రాత్మక నిర్ణయం : విశాల



కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 17):రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా వారి గృహంలో కులగనన సర్వే జరిగింది. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..

# మెరుగైన ప్రపంచాన్ని నిర్మించాలనే నూతన స్ఫూర్తితో జమాత్ ఆల్ ఇండియా మెంబర్స్ సమ్మేళనం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 17):జమాత్–ఇ–ఇస్లామి హింద్ యొక్క ఆల్–ఇండియా సభ్యుల సమ్మేళనం న్యాయం సమానత్వం స్థాపన అనే అంశంపై ఆదివారం విజయవంతంగా ముగిసింది. జేఐహెచ్ అధ్యక్షుడు సయ్యద్ సదాతుల్లా హుసైనీ, సత్యం, న్యాయ సూత్రాలపై సమాజాన్ని పునర్నిర్మించే లక్ష్యంతో తమను తాము తిరిగి అంకితం చేయాలని జమాత్ కేడర్‌కు పిలుపునిచ్చారు..కాన్‌క్లేవ్/సమ్మేళనం లో ముగింపు వ్యాఖ్యలనుజేస్తూ, అధ్యక్షుడు సయ్యద్ సదాతుల్లా హుస్సేనీ, సభ్యులుగా అయినప్పుడు సంస్థ యొక్క ఉద్దేశ్యానికి సేవ చేస్తామని తాము చేసిన పవిత్ర ప్రతిజ్ఞను సభ్యులకు గుర్తు చేశారు. నిజమైన నిబద్ధతకు చురుకైన నిశ్చితార్థం అవసరమని ప్రెసిడెంట్ వక్యాణించారు.ప్రతి సభ్యుడు తనలో ఆ విశ్వాసాన్ని మూర్తీభవించడమే కాకుండా దానిని అతడు/ఆమె చుట్టుపక్కల వాతావరణానికి ఆహ్వానిస్తారని తెలియజేసారు.బలమైన సామూహిక బంధాన్ని కొనసాగించడానికి సభ్యులు తమలో తాము పరస్పర మద్దతు, సహకారం, ఐక్యతను ప్రదర్శించాలని అధ్యక్షుడు పిలుపునిచ్చారు. జమాత్–ఎ–ఇస్లామి హింద్ సభ్యులను వారి దృష్టిని మళ్లించే చిన్న చిన్న సమస్యలకు వ్యతిరేకంగా ఉండాలని హెచ్చరించారు. జేఐహెచ్ అధ్యక్షులు సయ్యద్ సదాతుల్లా సభ్యుల వ్యక్తిగత ప్రతిబింబం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. తమ మతపరమైన బాధ్యతలను నిర్వహించడం, కుటుంబ బంధాలను పెంపొందించడం, జీవితంలోని అన్ని అంశాలలో నిజాయితీ, విశ్వాసాన్ని కలిగి ఉండటంతో నిజమైన అంకితభావం మొదలవుతుందని సభ్యులకు గుర్తు చేశారు. ప్రెసిడెంట్ స్వీయ–జవాబుదారీతనం, నిరంతర ఆధ్యాత్మిక పునరుజ్జీవనం, విలువ ఆధారిత సమాజాన్ని నిర్మించే లక్ష్యం యొక్క శాశ్వత విజయానికి అవసరమైన నైతిక విలువలను నొక్కిచెప్పారు. 3 రోజుల కాన్‌క్లేవ్ సమ్మేళనం చివరి రోజున, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేయబడిన స్థానిక, రాష్ట్ర స్థాయి నాయకులు సంస్థాగత అభివృద్ధి మరియు సామాజిక వ్యాప్తికి కొత్త ఆలోచనలు, వ్యూహాలను అందించడంలో పాల్గొనే వారితో వారి ఉత్తమ సంస్థాగత పద్ధతులు, అనుభవాలను పంచుకుంటారు.కాన్‌క్లేవ్/సమ్మేళనం సామాజిక, విద్యా, ఆర్థిక సమస్యలపై సమగ్ర చర్చలను కలిగి ఉంది. ఆధ్యాత్మికత, మతాంతర సంభాషణ, మానవ హక్కులు, విద్యాసంస్థలు, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి విభాగాలను సృజించినది. దేశవ్యాప్తంగా 100 విజయవంతమైన సంఘం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను 'ఐడిఆర్ఏకి తహ్రీక్ షోకేస్' అనే ప్రత్యేక ప్రదర్శన ప్రదర్శించింది.కాన్‌క్లేవ్,సమ్మేళనం చీఫ్ ఆర్గనైజర్, అబ్దుల్ జబ్బార్ సిద్ధిఖీ పాల్గొన్న వారందరికీ, స్థానిక పరిపాలన, పోలీసులు, ఇతర సంబంధిత అధికారులు మరియు ఈ గొప్ప ఈవెంట్‌ను విజయవంతం చేయడంలో తమ అంకితమైన సేవ,మద్దతు, సహకారం అందించిన సుమారు 1500' వాలంటీర్ల బలమైన బృందానికి ధన్యవాదాలు తెలిపారు.



# తాండూరులో ప్రశాంతంగా జరిగిన గ్రూఫ్... 3పరీక్షలు

- ఒక్క నిమిషం ఆలస్యంతో 5గురు వెనిక్కి
- పక్కగా 144సెక్షన్ అమలు
- కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్.. డిఎస్‌పిలు



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 17): తాండూరు పట్టణంలో ఆదివారం నాడు జరిగిన గ్రూఫ్ 3పరీక్ష లు ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష లకు ఒక్క నిమిషం ఆలస్యంగా రావడంతో ఐదు మంది అభ్యర్థులను అధికారులు వెనిక్కీ పంపారు. గ్రూఫ్ 3పరీక్ష లు నిన్న రెండు పేపర్లు జరిగాయి నేడు కూడా ఒక్క పేపర్ పరీక్ష జరుగుతున్న విషయం తెలిసిందే. తాండూరులో మొత్తం మీద 11పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్నీ పరీక్ష కేంద్రాల దగ్గర 144సెక్షన్ అమలు చేశారు. పరీక్ష కేంద్రాలను తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, టౌన్ సీఐ సంతోష్ కుమార్,లు ఎప్పటికి అప్పుడు సందర్శించారు పోలీస్ అధికారులు పక్కగా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టారు. డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి, టౌన్ సీఐ సంతోష్ కుమార్‌లు తెల్లవారుజామున నే పోలీస్ స్టేషన్ చేరుకొని అన్నీ చర్యలకు శ్రీకారం చుట్టారు. మొత్తం మీద పరీక్ష లు ప్రశాంతంగా జరిగాయి. ఈ రోజు కూడా ప్రశాంతంగా జరగడం కోసం అన్నీ చర్యలు చేపట్టారు.

# బాధ్యతతో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి

- చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



మార్నింగ్ వాక్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



మార్నింగ్ వాక్‌లో కాలువను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 17) : పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ పరిధిలోని డాక్టర్స్ కాలనీ, కాకతీయ నగర్, వెంకటేశ్వర నగర్, విజయ సాయి ఎంక్లేవ్, ఎంఎల్ఆర్ కాలనీలలో ఆదివారం చైర్మన్ మార్నింగ్ వాక్‌లో పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకొని, శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్లపై చెత్త వేయకుండా ఇంట్లోనే తడి పొడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, బాధ్యతతో పరిసరాల పరిశుభ్రతకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి తేజ, కాలనీ వాసులు శ్రీనివాస్, రవీందర్, పవన్ రెడ్డి, రవి, రామచందర్, అశోక్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన శుభ కార్యల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

- వదువరులను ఆశీర్వాదించిన పట్నం



వేడుకల్లో పాల్గొన్న పట్నం

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 17): తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల జరిగిన పలు శుభ కార్యల్లో ఆదివారం నాడు ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని తులసి గార్డెన్, ఆర్య వైశ్య కల్యాణ వేదిక, వెంకోబ గార్డెన్, తదితర పంక్షన్ హల్ లల్లో జరిగిన వివాహ వేడు కలతో పాటు నూతన గృహ ప్రవేశ కార్యక్రమలల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన వదు వరులను పట్నం ఆశీర్వాదించారు. ప్రభుత్వ చీఫ్ విఫ్ వెంట పార్టీ నేతలు కరణము పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్, రఘు, తదితరులు ఉన్నారు.

# రైస్ కుక్కర్ పేలి వ్యక్తి మృతి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): వికారాబాద్ పట్టణంలోని గాంధీ కాలనీలో సోమేశ్వర అనే ఓ వృద్ధుడు (85) రైస్ కుక్కర్ పేలి మృతిచెందాడు. విద్యుత్ స్టవ్ పై పెట్టిన రైస్ కుక్కర్ అకస్మాత్తుగా పేలి చిలరేగిన మంటలు సోమేశ్వర్ అక్కడికక్కడే మృతిచెందారు.

# ఢిల్లీ చేరిన లగచర్ల ఫార్మా బాధితులు



ఢిల్లీలో లగచర్ల ఫార్మా బాధితులతో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 17 (మేజర్‌న్యూస్): దుద్యాల మండలంలోని లగచర్ల ఫార్మా బాధితులు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవహక్కుల కమిషన్‌ను వారు సోమవారం కలవనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారికి మద్దతుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీకి వెళ్లారు. లగచర్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# కలప లారీ పట్టివేత

- అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్న లారీని పొట్టుకున్న పోలీసులు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 17): అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గీ గ్రామం నుండి ఆదివారం నాడు అక్రమ కలప లోడ్‌తో వెళ్తున్న లారీని పోలీసులు తనిఖీ చేయగా పట్టుబడినట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు. పట్టుబడిన లారీని ఫారెస్టు అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

# తాండూరులో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- వదు వరులను ఆశీర్వాదించిన బుయ్యాని



వేడుకల్లో పాల్గొన్నాఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 17): తాండూరు పట్టణంలోని పలు చోట్ల ఆదివారం నాడు జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి శుభ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ వేదిక, తులసి గార్డెన్, తదితర పంక్షన్ హల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బిజీ బిజీగా గడిపారు ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి వెంట నేతలు దారసింగ్, తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, ఉత్తమ్ చందు, ప్రభాకర్ గౌడ్, అభిబ్ లాల. తదితరులు ఉన్నారు.

# ఉత్తమ విద్యతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు రిటైర్ ప్రధానోపాధ్యాయుడు హన్మయ్య



సంగాయిపల్లిలో బదిలీపై వెళ్లిన, విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సన్మానం

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 17): ఉత్తమ విద్యతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య అన్నారు. కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ బదిలీపై కొడంగల్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో ఇటీవలే డీఎస్సీలో ఉద్యోగం సాధించిన రాజేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారిని గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లినా సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండీ.వసీమ్, డీలర్ కాశప్ప, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు మానెమ్మ, మంగమ్మ, గ్రామస్థులు నరహరి, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 'మున్సిపల్ చైర్మన్' ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 17): కొడంగల్ పట్టణంలోని ఇంద్రానగర్‌లో కుమ్మరి కిష్టయ్య, బాలాజీనగర్‌లో తలారి బుగ్గమ్మలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి మృతి చెందిన కుమ్మరి కిష్టయ్య, తలారి బుగ్గమ్మలకు సంతాపం తెలిపి కుటుంబాలను పరామర్శించారు. నిరుపేద కుటుంబాలు కావడంతో తన వంతుగా అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తలారి శేఖర్, మోహన్, ఓం ప్రకాశ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న మైసమ్మ జాతర బ్రహ్మోత్సవాలు

● పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్న వివిధ ప్రాంతాల భక్తులు
● ఆలయ ఫౌండర్‌ట్రస్టీ, కార్యనిర్వాహణాధికారిణిల ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు



అమ్మవారి పూజల్లో వివిధ ప్రాంతాల భక్తులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): కడ్తాల్ మండలం మైసిగండిలో మైసమ్మ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతర వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల మూడవరోజు ఆదివారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులతో మైసిగండి మైసమ్మ దేవాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అదేవిధంగా చిన్నారులు, కొనుగోలుదారులతో ఆలయం ఎదుట దుకాణాలు కిటకిటలాడాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం పెద్ద తేరు రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిశిరోళి పంతూనాయక్, కార్యనిర్వాహ ణాధికారిణి ఆర్.స్నేహలత, ఆలయ అర్చక ఉద్యోగులు భాస్కర్‌నాయక్, అరుణ్‌నాయక్, చంద్రయ్య, క్రిష్ణ, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న మైసమ్మ దేవాలయ ప్రాంగణం

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తు న్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఆదివారం శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాల, సిద్ధార్థ బాలికల జూనియర్ కళాశాల లో జరుగుతున్న పరీక్ష కేంద్రా లను కలెక్టర్ పరిశీలిం చారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా జిల్లా సూపరింటెం డెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః
నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయం గమనించాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# గ్రూప్ - 3 పరీక్షల నిర్వహణను పర్యవేక్షించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ - 3 పరీక్షల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు ఆదివారం కూకట్ పల్లి డిగ్రీ ప్రభుత్వ కళాశాల మరియు అవినాష్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించారు. పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా అమలవుతున్నాయని, అన్ని చర్యలు పకడ్బందీగా కొన సాగుతున్నాయని అధికారులు వివరించారు. పరీక్షల సమయంలో ఎటువంటి లోపం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినందుకు కలెక్టర్ గౌతమ్ పోట్రు ప్రశంసలు వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వయంగా



పరీక్ష గదులను సందర్శించి, పరీక్షల నిర్వహణ పద్ధతులను, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవడం మాకు అత్యం త ముఖ్యమైనది. విద్యార్థుల భవిష్యత్‌కు ఇది కీలకమైన దశ కావడంతో, పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుం టున్నాము అని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో అనవసర రద్దీని నివారించడం, జిరాక్స్ షాపులు మూసివేయడం, భద్రతను కట్టుదిట్టం చేయడం వంటి చర్యలు పరీక్షల నిర్వహణ విజయవంతానికి సహాయపడినట్లు ఆయన తెలిపారు.

# రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు సర్వే ఎలా చేస్తారు

● బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్
● రైతుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం
● రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం బాగుపడలేదు

మహేశ్వరం, మేజర్ న్యూస్ ( నవంబర్ 17):
రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు సర్వే ఎలా చేస్తారని బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లోని ఫ్యూచర్ సిటీ కొరకు వెయ్యబోతున్నటువంటి 300 ఫీట్ల రోడ్డు కోసం నిన్న బేగరికంచ, మీర్ ఖాన్ పెట గ్రామాల రెవెన్యూ పరిధిలో రైతులకు ఎలాంటి సమాచా రం ఇవ్వకుండా అధికారులు రైతుల పొలాలలో నుంచి రోడ్డు సర్వే ఎలా చేస్తారంటూ నిలదీశారు. అధికారులు రైతుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని



అధికారులను మరియు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు అడిగిన విధంగా న్యాయం జరిగేంతవరకు అధికారులు ముందడుగు వేయకూడదని, అదేవిధంగా అధికారులు రైతులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి మరియు రైతుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరించాలని కోరారు. రైతులు ఏవైతే న్యాయపరమైనటువంటి నష్టపరిహారం కోరుతున్నారో అట్టి విషయాలన్నీ ప్రభుత్వానికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు తగిన న్యాయం చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని అందెల తెలిపారు.

# పోచమ్మ దేవాలయంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 17) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన పరిధిలోని 18 వ వార్డు డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆకాంక్షిం చారు. ఆదివారం కార్పో రేషన్ పరిధిలోని 18 వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లా డుతూ.. నల్ల పోచమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలి పారు. ఆలయానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానిం చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్ - 3 పరీక్షల కారణంగా కలెక్టరేట్ ప్రజావాణి రద్దు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః గ్రూప్ -3 పరీక్షల నిర్వహణలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం మరియు అధికారులు పాల్గొనడం వల్ల ఈ సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు ప్రకటించారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించ వలసిందిగా ఆయన కోరారు.

# వరి కొయ్యలను కాల్చవద్దు...

● వాయు కాలుష్యంతో పాటు పర్యావరణానికి ముప్పు కల్గుతుంది ● జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః వరి కోతల అనంతరం అవశేషాలను(కొయ్యలను) కాల్చకుండా సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ రైతులకు సూచించారు. ఆదివారం ఆమె ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, వరి కొయ్యలను కాల్చడం మూలంగా వాయు కాలుష్యం ఏర్పడటంతో పాటు, భూమి పోషకాలకు కూడా నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.

**రైతులకు సూచనలు**

:వరి అవశేషాలను భూమిలో కలపడం:వరి అవశేషాలను భూమిలో కలపడం ద్వారా అవి సేంద్రియ పదార్థాలుగా మారి భూమికి సారాన్ని పెంచుతాయి.

**కంపోస్ట్ తయారీకి ఉపయోగించడం:** వరి అవశేషాలను కంపోస్ట్ ఎరువుగా ఉపయోగించడం ద్వారా పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయి.

**పశువుల మేతగా వినియోగం:** వరి అవశేషాలు పశువులకు ఆహారంగా కూడా ఉపయోగపడతాయి.

**మల్చింగ్ విధానం:**
వరి అవశేషాలను మల్చింగ్ చేయటం ద్వారా నేల తేమను కాపాడవచ్చు.

**అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు:** వరి అవశేషాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలను కూడా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. కాల్చడం ద్వారా విపరీతంగా వాయు కాలుష్యం పెరుగుతుందని, భూమి సారంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని తెలిపారు.

**సూక్ష్మజీవులు నశిస్తాయి**

:రైతులు వరి అవశేషాలను కాల్చడం వల్ల భూమిలో ఉండే సూక్ష్మ జీవులు నశిస్తాయని, అవశేషాలను సద్వినియోగం చేసుకుంటే భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడతారని జిల్లా వ చంద్రకళ సూచించారు.